# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 30 నవంబరు, 2025 | పేజీలు :08


## పోలీస్‌స్టేషన్‌లో డిసిపి తనిఖీ



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం కమిషనరేట్‌లోని ఎన్‌టిపిసి, రామగుండం, అంతర్గాం పోలీస్‌స్టేషన్‌లను పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. డీసీపీకి గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్.ఐ.లు స్వాగతం పలికారు.

అనంతరం ఆయన ఆయా స్టేషన్‌లలో పరిసరాలను పరిశీలించారు. ఫిర్యాదుల నమోదు, నే రాల నియంత్రణ, తీసుకుంటున్న చర్యలు, రౌడి షీటర్లు, అనుమానిత వ్యక్తుల వివరాలు, సిబ్బంది విధుల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలని, నీతి, నిజాయితీతో విధులు నిర్వహించాలని పోలీసులకు ఆయన సూచించారు.





### ‘ఖని’ ఆసుపత్రి భవన పునరుద్ధరణ

# పనుల పరిశీలన

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి భవన పునరుద్ధరణ పనులను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన ఆసుపత్రిలో చేపడ్తున్న నిర్మాణ పనులను పరిశీలించారు. క్రిటికల్ కేర్ భవనంలో అవసరమైన పరికరాలను త్వరగా తెప్పించి సేవలు ప్రారంభించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్, బ్లడ్ బ్యాంకు, సదరం బ్లాకులను పరిశీ లించారు. పాత భవనం వెనుకాల సీసీ రోడ్డు ని ర్మించాలన్నారు. అనంతరం రామగుండం మల్యాలపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భో జన నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో అవగాహన పెంపొందించాలన్నారు.

కలెక్టర్ వెంట ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, ఆర్‌ఎంవో డాక్టర్ కృ పాబాయ్, ఇంఛార్జి ఆర్‌ఎంవో డాక్టర్ రాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జెడ్‌పి సిఇఒగా గోవింద్

# సేవలు మరువలేనివి



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ పొందడం సహజమని తెలిపారు.జెడ్పీ సీఈవో గా ఇస్లావత్ గోవింద్ చేసిన సేవలు మరువలేనివి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.నిత్యం అందుబాటులో ఉంటూ,తన కర్తవ్యాన్ని క్రమశిక్షణతో నిర్వర్తించారని అన్నారు.జిల్లా ఇంచార్జ్ ఉపాధి

# నిష్పాక్షపాతంగా ఎన్నికల విధులు




మంచిర్యాల డిసిపి భాస్కర్

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పాక్షపాతంగా, చట్టబద్ధంగా జరిగేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ సూచించారు. బెల్లంపల్లిలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిసిపి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటిస్తూ ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిరంతరం దృష్టి సారించాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే మద్యం, డబ్బు, బహుమతుల పంపిణీని అరికట్టాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసులు ఏ పార్టీకి, అభ్యర్థికి మద్దతుగా ఉన్నట్లు ప్రవర్తించకూడదని, రాజకీయ చర్చలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సిఐ హనోక్, తాండూరు సిఐ దేవయ్య, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

### అగ్రహారంలో జరిగిన హత్య కేసులో

# ప్రదాన నిందితుడు అరెస్ట్, రిమాండ్



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మాజీ పీపుల్స్ వార్ గ్రూప్ దళ కమాండర్ బల్లెపు నరసయ్య @ సిద్దయ్య @ బాపిరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడు జక్కుల సంతోష్ ని అరెస్ట్ చేసి, రిమాండ్ చేసినట్లు వేములవాడ ఇంచార్జ్ డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ డీఎస్పీ మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగాలపల్లి మండలం గండిలచ్చపెట్ గ్రామానికి చెందిన బల్లెపు నర్సయ్య @సిద్దయ్య@బాపిరెడ్డి అనే వ్యక్తి గతంలో పీపుల్స్ వార్ గ్రూప్‌లో దళ కమాండర్‌గా పనిచేసేవాడని,1999లో వీర్నపల్లి బస్టాండ్ వద్ద నర్సయ్య, సహా దళ సభ్యులు వీర్నపల్లి కి చెందిన అంజయ్యను పోలీస్ ఇన్ఫార్మర్ గా భావించి కాల్చివేసిన ఘటనపై అప్పట్లో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. ఈ ఘటనపై అజంయ్య కుమారుడు జక్కుల సంతోష్ తన తండ్రిని చంపిన వ్యక్తిపై కక్ష్య పెంచుకున్నాడు. ఇటీవలి కాలంలో బల్లెపు నర్సయ్య ఒక యూట్యూబ్ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూ చూసిన సంతోష్ మరింత కక్ష్య పెంచుకొని బల్లెపు నర్సయ్య తో ఒక రిపోర్టర్ గా పరిచయం పెంచుకొని గత మూడు నెలలుగా ఇంటర్వ్యూ చేస్తానని నమ్మించి ఇంటర్వ్యూ కోసం అగ్రహరం గ్రామానికి రావాలని బల్లెపు నర్సయ్య కు చెప్పగా, నరసయ్య నవంబర్ 27 రోజున మధ్యాహ్నానికి ఇద్దరు అగ్రహారం గ్రామానికి చేరుకోగా సంతోష్ ముందే సిద్ధం చేసుకున్న పథకం ప్రకారం, ఆ ప్రాంతంలో ఒంటరిగా ఉన్న సమయంలో రాళ్లతో దాడి చేసి మృతుడిని అక్కడికక్కడే హత్య చేశాడు. ఈ ఘటనపై వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఆధునిక సాంకేతికతతో విచారణ చేపట్టి శనివారంరోజు నిందితుడు జక్కుల సంతోష్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఇంచార్జ్ డీఎస్పీ నాగేంద్రచరి తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన సిఐ వీర ప్రసాద్, ఎస్సై రామ్మోహన్, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ నాగేంద్రచారి అభినందించారు.

# ప్రకృతి వనరులపై కాంగ్రెస్ విధ్వంసం

బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు
గొట్టిముక్కుల సురేష్ రెడ్డి
మానేరు పరిరక్షణ సమితి జిల్లా
అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం,కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలాల మధ్య మానేరు నదిపై రూ.24 కోట్లతో నిర్మించిన గుంపులశంభునిపల్లి చెక్ డ్యామ్ ధ్వంసం కావడంపై జరుగుతున్న రాజకీయ ఆరోపణలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మానుకోవాలని,దీనిపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలైన ప్రకృతి వనరుల విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని,ముఖ్యంగా ఇసుక దోపిడీ మరింత పెరిగిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అక్రమ ఇసుకదందాకు వ్యతిరేకంగా ఎన్జీటీలో పోరాటం చేయగా,న్యాయస్థానం సంబంధిత అధికారులకు రూ.50 కోట్ల జరిమానా విధించిందని గుర్తు చేశారు. ఈ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది.ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని,మానేరు పేరు చెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు.చెక్ డ్యామ్ కూలిపోవడంపై స్థానిక ఎన్నికల లబ్ధి కోసం నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు తప్ప రైతులకు మేలు చేసే ఆలోచన లేదన్నారు.చెక్ డ్యామ్‌కు నష్టం జరిగిందని ఇరిగేషన్ డీఈ నవంబర్ 22న జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో రూ.3 కోట్ల ఆస్తి నష్టంపై ఫిర్యాదు చేశారని సురేష్ రెడ్డి తెలిపారు. నవంబర్ 23న తీసిన ఫోటోలలో,చెక్ డ్యామ్ పక్కన జిలెటిన్ స్టిక్స్ పెట్టి పేల్చినట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆధారాలను చూపించారు. జిల్లా స్థాయి సాండ్ కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ పూర్తి బాధ్యులు అవుతారని హెచ్చరిస్తూ,రాజకీయాలకు అతీతంగా,ప్రజా ధనం వృథా కాకుండా,ఈ ప్రాంత రైతుల పక్షాన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయమై తాము జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం కూడా అందజేస్తున్నామని తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు మహిళా సా ధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బాల్య వివాహ నిర్మూలన చట్టంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత కేం ద్రం కోఆర్డినేటర్ దయ అరుణ జెండా స్పెషలిస్ట్ సుచరితబాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని ,బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కా ర్యక్రమంలో ఎంపీడీవో ఏం సురేష్, ఎంపీవో పవన్ కుమార్, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మన అందరి బాధ్యత

ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని పెద్దపెల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు. శనివారం రోజున జమాత్ఎఇస్లామీ హింద్, పెదపల్లి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఔరోబిందోస్ కాకతీయ, రైజింగ్ సన్, లక్ష్ ఐడియల్, ఫరాన్ మోడల్ స్కూల్‌తో పాటు క్రెసెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విద్యార్థులకు రోడ్లపై జాగ్రత్తగా నడుచుకోవడం బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు.ఈ సందర్భంగా అబ్దుల్ హై జావెద్, జిల్లా అధ్యక్షులు ఎం.ఎ. మోయిద్‌లు మాట్లాడుతూ చిన్ననాటి నుండే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని ప్రతి విద్యార్థి ట్రాఫిక్ పాటించేలా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోయూనిట్ అధ్యక్షులు షోయబ్ ఉల్లా ఖాన్, ఎస్ ఐ ఓ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముజైఫ్ ఉద్దిన్, యూనిట్ అధ్యక్షులు సయ్యద్ మతీనుద్దీన్, పాల్గొన్నారు.

## ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

జగిత్యాల అదనపు కలెక్టర్ (రెవె న్యూ)
బి.ఎస్. లత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తెలిపారు.జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీ పూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంను, వెల్గటూర్ మండలంలో శ్రీనిధి, కృష్ణ రైస్ మిల్లులను, గొల్లపల్లి మండలంలోని సూర్య రైస్ మిల్లును జగిత్యాల అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నాణ్యత ప్రమాణాల ప్రకారం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లులు వరదన్, అరుణ్ కుమార్, క్లస్టర్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్లలో డా.శరణ్య యాదవ్ ప్రత్యేకంగా నామినేషన్



**ప్రజాపక్షం/రామగిరి:** కల్వచర్లలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న డాక్టర్ శరణ్య యాదవ్ నేడు తమ నామినేషన్ పత్రాలను ఇందిరమ్మ చీరలోనే వేసిన విషయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళా సాధికారత ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని వ్యక్తపరిచే సంకేతాత్మక చర్యగా ఇది పరిగణించబడుతోంది. గ్రామస్థులు, స్థానిక నాయకులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ శరణ్యయాదవ్‌కు తమ మద్దతును ప్రకటించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామం గ్రామ రాజకీయాలను మరింత ఉత్సాహభరితంగా మార్చింది.

## జెడ్‌పి సిఇఒగా గోవింద్ చేసిన సేవలు మరువలేనివి

(మొదటి పేజీ తరువాయి)

కల్పన అధికారిగా కూడా ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు.ఆ వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో మచ్చ లేకుండా తన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని అన్నారు.నూతనంగా ఉద్యోగంలోకి చేరిన ఉద్యోగులు ఆయననను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం జీవితం మొత్తం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాక్షించారు.ఉద్యోగ విరమణ అనంతరం అవసమైనపుడు ఉద్యోగులకు తన సలహాలు అందివ్వాలని తెలిపారు.పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ,జెడ్పీ సీఈవో గోవింద్ పదవీ విరమణ చేయడం అన్ని శాఖల ఉద్యోగులందరికీ తీరని లోటు అని అన్నారు. ఉద్యోగ నిర్వహణలో ఎంతో అనుభవం కలిగి ఉండి, ఉద్యోగులందరికీ ఎన్నో విలువైన సలహాలు సూచనలు అందించారని వివరించారు. అనంతరం జెడ్పీ సీఈవో గోవింద్ మాట్లాడుతూ,తన ఉద్యోగ జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు. సర్వీసులో సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కలెక్టర్,అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా తన సూచనలు అధికారులకు అందిస్తానని అన్నారు.ఆ తర్వాత జెడ్పీ సీఈవో గోవింద్ దంపతులను జిల్లా కలెక్టర్,అధికారులు, కుటుంబ సభ్యులు పూల మొక్కలను అందించి, శాలువాలతో సన్మానించారు. అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,ఆర్డీవో రత్నకళ్యాణి,సిపిఓ జీవరత్నం,జెడ్పీ సీఈవో కుటుంబ సభ్యులు,అన్ని శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బంది కొరతతో ఇబ్బందులు

అలంకారప్రాయంగా పశు వైద్యశాల
వైద్య సేవలు లేక ఇబ్బందులు పడుతున్న పశువుల పెంపకదారులు





**ప్రజాపక్షం/శంకరపట్నం:** మూగజీవులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తీవ ఇబ్బందులు పడుతున్నామని స్థానికంగా ప్రభుత్వ పశు వైద్యశాలలు ఉన్న వైద్య సేవలు మాత్రం అందని ద్రాక్షగా ఉన్నాయని మండలంలోని పాడి పశు పెంపకదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కేశవపట్నం,మొలంగూర్ గ్రామాల్లో పశు వైద్యశాలలున్న సరిపడే సిబ్బంది లేకపోవడంతో పశు పెంపకదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేశవపట్నం పశు వైద్యశాలలో వైద్యధికారి,కాంపౌండర్,ఎరడపల్లిలో అటెండర్,మొలంగూర్‌లో కాంపౌండర్,అటేండర్,మెట్‌పల్లిలో కాంపౌండర్ తదితర సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న సిబ్బందితో సకాలంలో సరియైన వైద్య సేవలు అందక మూగ జీవులు వ్యాధుల బారిన పడుతున్న పట్టించుకునే నాథుడే లేడని పాడి పశువుల పెంపకదారులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పశు వైద్యశాలలకు సరిపడా సిబ్బందిని నియమించి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల పాడి పశు పెంపకదారులు కోరుతున్నారు.

## కెసిఆర్ అమరణ దీక్షతో ఢిల్లీని వణికించిన రోజు!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** కెసీఆర్ అమరణ దీక్ష చేపట్టి దిల్లీని వణికించారని, ఆయన చేపట్టిన దీక్షా దివస్‌తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆయన నివాళులర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచారు. బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, గాదం విజయ, జనగామ కవిత, సరోజిని, బాదె అంజలి, చెలకలపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, దొమ్మేటి వాసు, జక్కుల తిరుపతి, నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాస్, కోడి రామకృష్ణ, కిరణ్‌జీ, చింటూ, యాసర్ల తిమోతి, ఓదేలు, ఆవునూరి వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు నిత్య ప్రజా చైతన్యం




**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రజలు చట్టపరమైన నియమాలను పాటించినపుడే నేరాల నియంత్రణకు అవకాశం ఏర్పడుతుందని, ఇందుకుగాను పోలీసు కళాబృందంచే నిత్య చైతన్య కార్యక్రమాలు చేపడ్తున్నట్లు గోదావరిఖని ఒకటో పట్టణ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శనివారం రాత్రి గోదావరిఖని విఠల్‌నగర్‌లో పోలీసు కళాబృందంచే సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలు, చెడు వ్యసనాలు వంటి అంశాలపై కళాకారులు నాటకరూపంలో ప్రదర్శనలు ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించారు. సీసీ కెమారాల ఏర్పాటుతో స్వీయ రక్షణ ఏలా పొందవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. అనూష, సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో ఘనంగా దీక్ష దివస్

చరిత్రలో నిలిచిపోయే రోజు
ఘట్టం ఈ దీక్ష దివస్



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** తెలంగాణ చరిత్రలో గొప్ప ఘట్టానికి గుర్తుగా దీక్షా దివస్ ను ఘనంగా నిర్వహించి నేటి యువతరం, విద్యార్థిలోకం తెలుసుకునేలా కేసీఆర్ ఉద్యమ పోరాట స్ఫూర్తిని చాటుతూ తెలంగాణ తల్లికి పూలమాల వేసి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించి స్మరించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణమైన కెసిఆర్ ఆమరణ దీక్ష, కెసిఆర్ నాడు నా శవయాత్ర నో లేదా తెలంగాణ జైత్రయాత్ర నో జరగాలనీ దీక్ష కు దిగడం వల్ల ప్రజలంతా రోడ్లపైకి వచ్చి స్వరాష్ట్రం కోసం సబ్బండ వర్గాల ప్రజలు నినదించిన తర్వాత డిసెంబర్ 9 నాటి కేంద్ర మంత్రి చిదంబరం ప్రత్యేక రాష్టాన్ని ప్రకటించారు. తర్వాత సీమాంధ్ర నాయకుల లాబీయింగ్‌తో మళ్లీ డిసెంబర్ 23న కేంద్రం ప్రత్యేక తెలంగాణ ప్రకటనను వెనక్కి తీసుకోవడం వల్ల రాష్ట్ర విభజనను కేంద్రం ఆలస్యం చేయడం వల్ల 1200ల మంది విద్యార్థులు బలిదానం చేసుకున్నారని దానికి కాంగ్రెస్ పార్టీ కారణమని తెలిపారు. నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాడు సోనియా గాంధీ ని బలిదేవతగా అభివర్ణించారు. ఉద్యమంతో సంబంధం లేని వ్యక్తులు నేడు పాలకులుగా ఉండడం దురదృష్టకరమన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాష్టాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్రం రావడానికి తమ ప్రాణ త్యాగాలను అర్పించిన పరులకు నివాళులర్పించి జై తెలంగాణ.. జోహార్ తెలంగాణ అమర వీరులకు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నీలం శేఖర్, ముద్రకోళ వెంకన్న, నీరటి మల్లేశం, వార్డు నాయకులు, మైనార్టీ నాయకులు, యూత్ వింగ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** న్యూఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు గోదావరిఖని అల్లూరుకు చెందిన మహిళా చిరు వ్యాపారి బాలసాని నిర్మలకు కేంద్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం లభించింది. పీఎం స్వనిధి పథకంలో పేరు నమోదు చేసుకొని 2020 సంవత్సరం నుంచి తాను పొందిన రుణాలతో కిరాణం, చీరెల వ్యాపారాన్ని విజయవంతంగా చేపట్టడం, నగదు రహిత లావాదేవీల నిర్వహణలో క్యాష్ బ్యాక్ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవడవం వల్ల ఆమెను మెప్మా మిషన్ డైరక్టర్ ఎంపిక చేశారు. శనివారం రామగుండం నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ, పలువురు అధికారులు ఆమెను అభినందించారు. తన భర్త బాలసాని రవికుమార్‌గౌడ్‌తో కలిసి గణతంత్ర వేడుకల్లో నిర్మల పాల్గొననున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా దీక్ష దివస్




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డితో కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఛైర్మన్లులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లులు, పాక్స్ చైర్మన్లులు, మాజీ కౌన్సిలర్లులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు, నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ టిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవంతం

టిఆర్ టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు
బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం, ఎన్నికలు గౌడ సంఘ భవనం వేములవాడ రాజన్న సిరిసిల్లలో నేడు ఉదయం 9 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని టిఆర్ టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణలు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి రాష్ట్ర సంఘ గౌరవ అధ్యక్షులు మానేటి ప్రతాపరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారేడు అంజిరెడ్డి, 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిలర్సు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో విద్యా రం గ, ఉపాధ్యాయ వివిధ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని రాష్ట్రకౌన్సిలర్లు అంద రూ విధిగా సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## డబ్ల్యుజెఐ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలంలో డబ్ల్యూజేఐ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం నాడు ఎలక్షన్ ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ ఎలక్షన్ ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా లింగంపల్లి రాజేష్(, ప్రజాపక్షం )ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి సంతోష్,( ఇంక్వాలాబ్) కోశాధికారిగా దొంతుల దినేష్ (సూర్య )లని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగంపల్లి రాజేష్ మాట్లాడుతూ మండలంలో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. క్లబ్ లోని సభ్యులందరికీ ప్రభుత్వం నుండి అందే ఫలాలు అందేలా కృషి చేస్తానని తెలియజేశారు. సభ్యులందరూ కలిసి ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అబ్రమేని దేవేందర్, కర్ణాల శ్రీశైలం, ఏర్పుల రాజు, తుపాకుల సంతోష్, దబ్బెడ రమేష్, జంగా బాలకిషన్, దుబ్బాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో నవంబర్ 29 దిక్షాదివాస్ ని పురస్కరించుకుని కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం జరిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా నవంబర్ 29న కేసీఆర్ చేసిన దీక్ష ఫలితంగా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ పోరాటాన్ని ప్రతీ తెలంగాణ పౌరుడు మరవరాదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి బీసగొని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి ఆశోక్ రావు, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మకంటి గంగారాం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొజ్జ మహేష్,మాజీ వార్డు సభ్యులు పిట్ట ప్రేమ్ సాగర్, సంబేట శంకరయ్య, కాళ్ల రాజేందర్, తోడేటి రాజయ్య, నలువాల కిషన్, లింగం రవి, బొజ్జ నర్సయ్య, చుంచు నారాయణ,బండపల్లి గంగన్న,ర్యాకల లింగన్న, కాళ్ల దర్మయ్య, బుచ్చన్న, మరియు మహిళలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాపురం గోశాలలో ఇఒ తనిఖీలు



**ప్రజాపక్షం/ వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తిప్పాపురం గోశాలను ఆలయ ఈవో ఎల్. రమాదేవి శనివారం తనిఖీ చేశారు. గోశాలలో గోవులకు అందిస్తున్న పశుగ్రాసం, మెడిసిన్లు, వాటి ఆరోగ్య పరిస్థితి వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చలికాలంలో గోవులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఈవో రమాదేవి ఆదేశాలు జారీ చేశారు.

## అవకాశమివ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** డిసెంబర్ 11న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బరిలో ఉన్న తనను అవకాశమిచ్చి గ్రామ ప్రజలు గెలిపించాలని అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పుంద్ర లక్ష్మి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం నామినేషన్ల ప్రక్రియకు చివరి రోజు కావడంతో అనుచర గణంతో బయలుదేరి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. నామినేషన్ అనంతరం లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి ధ్యేయంగా ప్రజాక్షేత్రంలోకి వస్తున్నానని ప్రజలంతా ఆశీర్వదించి సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పాల్గొన్న వారిలో పలువురు ప్రజా ప్రతినిధులు మహిళలు ఉన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బర్దిపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ, మండల పరిషత్ స్కూల్ ఆవరణలో మంగళవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బాలల పరి రక్షణ విభాగన్ నుండి చైల్డ్ లైన్ అధికారి ఆరుట్ల రజిత గ్రామ ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు,బాల్య వివాహ చట్టం,మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దివాకర్, అంగన్వాడి టీచర్ సుల్తానా,ఆశవర్కర్ లు నాజీమా బేగం,వివో మంజుల,గ్రామప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్‌లోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు సామూహిక పుట్టినరోజు వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పెండ్యాల విమల చిన్నారులకు నూతన వస్త్రాలు అందజేశారు. కేక్ కోసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అంతర్గాం సెక్టార్ పర్యవేక్షకురాలు అంజలి, అంగన్వాడీ ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# మండలంలో నామినేషన్లకు 14 క్లస్టర్ సెంటర్లు సిద్ధం

**ప్రజాపక్షం/నెక్కొండ :** మండలంలోని 39 గ్రామ పంచాయతీలకు 14 క్లస్టర్ల ఆధారంగా వార్డు, సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నెక్కొండ మండలంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల కోసం ఏర్పాటు చేసిన 14 క్లస్టర్ సెంటర్ల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొత్తం 39 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు సంబంధిత క్లస్టర్ సెంటర్ల వద్ద స్వీకరించబడనున్నాయి. ప్రజలకు ఎలాంటి గందరగోళం లేకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సాగేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసినట్లు ఎంపిడిఓ యాసం లావణ్య తెలిపారు. క్లస్టర్ వారీగా గ్రామాలు అలంకానిపేట్ క్లసర్‌లో అలంకానిపేట.. 10 వార్డులు, బొల్లికొండ...10 వార్డు లు, రెడ్డియనాయక్ తండా.. 8 వార్డులు, అమీన్‌పేట్ క్లస్టర్‌లో అమీన్ పేట్... 8 వార్డులు, పనికర...8 వార్డులు, రామన్నకుంట తండా... 8 వార్డులు, తండా...8 వార్డులు అప్పలరావుపేట క్లస్టర్‌లో అప్పలరావుపేట...10 వార్డ్లు, తోపనపల్లి....10 వార్డులు, వెంకటాపురం...10వార్డులు, బంజారపల్లి క్లస్టర్ పరిధిలో బంజారపల్లి...8వార్డులు, లావుడియా వాగ్యానాయక్ తండా....8 వార్డులు, చంద్రుగొండ క్లస్టర్‌లో చంద్రుగొండ...10వార్డులు, గొల్లపల్లి...10 వార్డ్లు, మూడు తండా....8 వార్డులు, దీక్షకుంట క్లస్టర్‌లో దీక్షకుంట...10 వార్డ్లు, దేవునితండా....8 వార్డులు, సీతారాంపురం...6 వార్డులు, ముదిగొండ క్లస్టర్ పరిధిలో హరిచంద్ తండా...8 వార్డులు, ముదిగొండ....8 వార్డులు, గుండ్రపల్లి క్లస్టర్‌లో గుండ్రపల్లి...10 వార్డులు, కసానతండా....8 వార్డులు, మడిపల్లి....8 వార్డులు, నాగారం క్లస్టర్‌లో నాగారం...10 వార్డ్లు, నక్కలగుట్ట తండా ....8 వార్డులు, కాగా నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ క్లస్టర్లు నెక్కొండ 14 వార్డులు, నెక్కొండ తండా ఆరు వార్డులు, పత్తిపాక 8 వార్డులు, పెద్ద కొరుపోలు క్లస్టర్‌లో కొరుపోలు 10 వార్డులు, వెంకటతండా 8 వార్డ్లు, రెడ్డవాడ క్లస్టర్లు అజ్మీర మంగ్య తండా 8 వార్డులు, గొట్లకొండ 8 వార్డులు, రెడ్లవాడ 10 వార్డులు, సాయిరెడ్డిపల్లి క్లస్టర్‌లో మహబూబ్‌నాయక్ తండా 8 వార్డులు, పిట్టకాలు బోడు తండా 8 వార్డులు, సాయి రెడ్డిపల్లి 8 వార్డులు, సూరిపల్లి క్లస్టర్‌లో చెరువుముందరి తండా 8, చిన్న కొరుపోలు 8 వార్డులు, సూరిపల్లి 10వార్డులు ఎంపిడిఓ యాసం లావణ్య మాట్లాడుతూ కేటాయించిన గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వెయ్యాలని ప్రజల సౌకర్యార్థం క్లస్టర్లుగా నామినేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని ఆమె అన్నారు. సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్లుగా పోటీ చేసే వారు నామినేషన్ వేయాలని ఆమె అన్నారు.

# తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన కెసిఆర్

## శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** 60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన మహనీయుడు కేసీఆర్ అని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి అన్నారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండలోని నక్కలగుట్ట వద్ద ఉన్న కాళోజీ విగ్రహం వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు. మొదట తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. అలాగే తెలంగాణ అమర వీరుల స్థూపానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి, అనంతరం కాళోజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్ అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ కేసీఆర్ పోరాటం వలనే తెలంగాణ వచ్చిందని, కేసీఆర్ ఉద్యమ ప్రస్థానంలో 2001 నుంచి నేటి వరకు కొనసాగానని,నాడు 2009 కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు బయలుదేరిన నాడు వెంట ఉన్నామని చెప్పారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసిన నేత కేసీఆర్ అన్నారు. కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు జనార్ధన్ గౌడ్, రవీందర్ రావు, నాయీమొద్దీన్, పులి రజినీకాంత్, రజినీకుమార్, హరి రమాదేవి, దూలం వెంకన్న పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అయ్యప్ప పడిపూజ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని కమల్‌రోడ్,నాయుడువాడలో కొలువైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర్ మందిరం శనివారం నాడు భక్తులతో కిటకిటలాడింది.నిర్మల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం,యువజన,మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆలయంలో వాసవి మాత పారాయణం,వాసవి మాత పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం,అయ్యప్ప స్వామి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ మహోత్సవాన్ని కనుల పండుగగా జరుపుకున్నారు.ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ పడిపూజ మహోత్సవం అయ్యప్ప స్వామి కరుణా కటాక్షములతో అంగరంగ వైభవంగా జరిగింది.అయ్యప్ప మాలధారణ చేసిన ఆర్యవైశ్య స్వాములు అందరూ కలిసి సమిష్టిగా ఈ పూజలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈ ఉత్సవాలను అత్యంత నియమ నిష్ఠలతో,భక్తి వాతావరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నిర్మల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆమేడ శ్రీధర్,ఆలయ మేనేజింగ్ చైర్మన్ అండ్ ధర్మకర్తలు తాటికొండ (పార్దికర్) నారాయణ,యువజన,మహిళా సంఘాల కార్యవర్గం కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే అని విశ్వాసం వ్యక్తం చేశారు.అమ్మవారి ఆశీసులు,అయ్యప్ప స్వామి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన పూజలు,పల్లకి సేవ అనంతరం విచ్చేసిన భక్త మహాశయులందరికీ పూజ అనంతరం అల్పాహారం(ప్రసాదం) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్మల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం,కార్యవర్గం,శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి దేవి మందిరం,చిలువరి భవన్, కమల్‌రోడ్,నాయుడువాడ,నిర్మల్ ధర్మకర్తలు విజయవంతం చేశారు.





# పాఠశాలలో నామినేషన్ కేంద్రం విద్యార్థులకు తప్పని ఇబ్బంది

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాగంగా సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి మండలంలోని రాజూరా జెడ్పీహెచ్ఎస్ లో మూడు రోజుల క్రితం నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు.రాజురా క్లస్టర్ కేంద్రంలోనే సింగాపూర్,రాజూరా,బావాపూర్(ఆర్),దాసునాయకండా,చందు నాయక్ తండా లకు కలిపి 5 పంచాయతీలకు చెందని సర్పంచ్,వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియను చేపట్టారు.ఆయా గ్రామాలకు చెందిన అభ్యర్థులు కేంద్రానికి మూడు రోజులుగా వచ్చి నామినేషన్ పత్రాలు తీసుకెల్లడంతో పాటు వాటిని నింపి వారిని బలపరిచే వ్యక్తులతో వచ్చి నామినేషనలు వేశారు.దీంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు,అధికారులు,ప్రజలు అక్కడికి వస్తుండడంతో రాజకీయ సందడితో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.రాజూరా పాఠశాలలో కాకుండా ఇతర పంచాయతీ కార్యాలయాల్లో క్లస్టర్ కేంద్రం ఏర్పాటు చేసి ఉంటే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఉండేదని పలువురు చర్చించుకున్నారు.5 గ్రామ పంచాయతీ లకు సంబంధించి నామినేషన్ వేసే కేంద్రం రాజురా గ్రామ పంచాయతీ భవనం లేకపోవడం,తాత్కాలిక గ్రామ పంచాయతీ భవనం స్కూల్‌లో ఏర్పాటు చే యడం వలన ఎన్నికల నామినేషన్ వేసే కేంద్రాన్ని స్కూల్ లో ఏర్పాటు చేయడం తో ఇబ్బంది గా ఉందని, నామినేషన్ వేసే కేంద్రం పాఠశాలలో కాకుండా వేరే చోట ఏర్పాటు చేస్తే బాగుండు అని పలువురు చర్చించుకున్నారు.






# ప్రముఖుల ఆశీస్సులు తీసుకున్న డిసిసిబి చైర్మన్



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా భాద్యతలు తీసుకున్న ఏలే మల్లికార్జున్ శనివారం రాజకీయ మర్యాద పూర్వక శిష్టాచార్యంలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారీ ఆశీస్సులు అందుకున్నారు. ఈ మేరకు పోచారం మల్లికార్జున్‌కు శుభాకాంక్షలు చెప్పారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో కృషిచేయాలని కోరారు. వారితో పాటు మాజీ డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డిని సైతం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారు ఇరువురు డీసీసీ చైర్మెన్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.

# ఇవిఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అన్ని రిజస్టర్లను తనిఖీ చేశారు.సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు.పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు.ఎల్లపుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్,అధికారులు సర్ఫరాజ్.రాజశ్రీ ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సాయి సుప్రియ ఆసుపత్రిలో అరుదైన చికిత్స

## 12 కిలోల కణితి తొలగింపు



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని సాయి సుప్రియ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్ జరిగింది.ఏకంగా ఓ మహిళా కడుపులోంచి 12 కిలోల కణితిని డాక్టర్లు ఆపరేషన్ చేసి తొలగించారు.బైంసా లోని ఓవైసీ నగర్‌కు చెందిన ఓ మహిళా కడుపునొప్పితో గత కొన్ని సంవత్సరాల నుండి బాధపడుతుండగా డాక్టర్ రజనీకాంత్ ను సంప్రందించింది,కడుపులో కణతి ఉందని వైద్యులు గుర్తించడంతో డాక్టర్ రజనీకాంత్ తోటవార్,శస్త్ర చికిత్స నిపుణులు,అపూర్వ గైనకాలజిస్ట్ లు ఆపరేషన్ చేశారు.గర్భాశయానికి అనుకొని ఉన్న 12 కిలోల కణితిని తొలగించడానికి డాక్టర్లు రెండు గంటల పాటు ఆపరేషన్ చేశారు.బైంసా ప్రాంతంలో ఇంతటి అరుదైన ఆపరేషన్ చేయడం ఇదే మొదటిసారి అని పలువురు అంటున్నారు.ఎన్నో సంవత్సరాలుగా 12 కిలోల కణితి తో బధపడుతున్న మహిళ కు ఆపరేషన్ జరగడంతో,కుటుంబ సభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు చెప్పారు.

# నిర్మల్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్‘దీక్ష దివస్’

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్‌లో గల జిల్లా పార్టీ కార్యాలయంలో ‘దీక్ష దివస్’లో కార్యక్రమంలో ముధోల్,నిర్మల్,ఖానాపూర్ నియోజకవర్గాల సమన్వయకర్తలు,నాయకులు,కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్,పాల్గొన్నారు.ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి తెలంగాణ సాధకులు బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు.చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ గొప్ప దీక్ష కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదం వెనుక ఉన్న నిజమైన ఉద్యమశక్తి కారణం గానే ఈ రోజు మనకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లభించింది అన్నారు.అప్పటి రాజకీయ పరిస్థితుల్లో ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి చేపట్టిన కేసీఆర్ మహోన్నత దీక్షను ఎప్పటికీ మరువలేమని,ఆ త్యాగమే తెలంగాణ చరిత్రలో అక్షరాలా స్వర్ణాక్షరాల్లో నిలిచిపోయే ఘట్టమని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గం చూపిన ఈ దీక్ష దివస్ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపే రోజు అని,ఈ స్ఫూర్తిని తరతరాలకు చేరవేసే బాధ్యత మనందరిది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ రాం కిషన్‌రెడ్డి,సుభాష్‌రావు,లోలం శ్యాంసుందర్,పడకంటి రమాదేవి,ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అవనిలోని జీవకోటిని సత్తువ ఇచ్చేది ఆదివాసీ ఆహారం



ప్రజాపక్షం/నేరడిగొండ : నేరడిగొండ మండలంలోని బుగ్గారం గిరిజన గురుకుల పాఠశాలలో ఆదివాసి గిరిజనుల సాంస్కృతిక దినాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో గిరిజనుల ఆహారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల ఆహారం అవనీలోని జీవకోటికి ఎలాంటి సత్తువనిస్తుందో తద్వారా జీవకోటి మనుగడ సాగిస్తున్న విధానాలపై అవగాహన కల్పించారు.అనంతరం గిరిజన ఫుడ్ ఫెస్టివల్ స్టాళ్లను ఘనంగా నిర్వహించారు.ఇకముందు ఇటువంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిపి ఆదివాసి ఆహారం సంస్కృతి సమస్త జీవకోటికి అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది.విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 నుండి డి.ఇడ్.పరీక్షలు



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : సోమవారం డిసెంబర్ 1 నుండి బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో డి.ఇడ్. మొదటి సంవత్సర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు.ఈ పరీక్షల కొరకు నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా యందు పరీక్ష కేంద్రాన్ని ఏర్పరచినట్లు వెల్లడించారు.ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహించబడతాయని ఆలస్యమైతే అనుమతించేది లేదని స్పష్టం చేశారు.ఈ పరీక్ష నిర్వహణ గాను చీఫ్ సూపరింటెంట్,డిపార్ట్మెంటల్ ఆఫీసర్,సిట్టింగ్ స్క్వాడ్ లతో పాటు ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని వెల్లడించారు.పరీక్ష నిర్వహణ సమయంలో పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని,సమీపంలోని జిరాక్స్ సెంటర్లన్నీ మూసి వేయబడి ఉంటాయని తెలిపారు.సీసీటీవీ పోటీస్ బందోబస్తు మధ్య ఈ పరీక్షలు జరగనున్నాయని వెల్లడించారు.

## సోమవారం ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో,వచ్చే సోమవారం కలెక్టరేట్ లో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల నియమావళి కొనసాగుతున్నంత వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని,కోడ్ ముగిసిన వెంటనే ప్రజావాణిని తిరిగి యథావిధిగా ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా ఆమె ఆ ప్రకటనలో సూచించారు.



## ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే అన్ని సాధ్యమే

### ఐరన్ మ్యాన్ డాక్టర్ బి.ఎల్ నరసింహారెడ్డి..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే అనిన సాధ్యమవుతాయని ప్రముఖ న్యూరో వైద్యుడు,ప్రపంచస్థాయి ఐరన్ మ్యాన్ అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఎల్ నరసింహారెడ్డి అభిప్రాయపడ్డారు.శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థులకు పరీక్షలను ఎదురుకోవడంతో పాటు,భవిష్యత్తుకు బాటలు ఎలా వేసుకోవాలోనన్న అనే అంశంపై అవగాహన కల్పించారు.విద్యార్థులు పక్కవారితో చదువులతోపాటు వ్యక్తిత్వ వికాసంపై అంచనా వేసుకోవద్దని,అందరూ సమానమేనన్న ఆలోచనతో చదువుకోవాలని సూచించారు.ఆత్మస్థైర్యంతో చదివే విద్యార్థులకు ఫలితాలు వాటంతట అదే వస్తాయన్నారు.ఇన్స్పిరేషనల్,మోటివేషనల్ ఆలోచనలు విద్యార్థులు విని వదిలి వేస్తారని,ఆచరణలో పెడితే కచ్చితంగా సక్సెస్ అవుతారని పేర్కొన్నారు.గొప్పవారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని శ్రమను నమ్ముకోవాలని,ఫలితాలు వాటంత అవే వస్తాయని అభిప్రాయపడ్డారు.పరీక్షల సమయంలో ఒత్తిడి లేకుండా ఏకాగ్రత పెంచుకోవాలని సూచించారు.ఇందుకు మెడిటేషన్ యోగ శారీరక వ్యాయామం వంటి అంశాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రపంచ స్థాయి ఐరన్ మ్యాన్ అవార్డు సాధించిన డాక్టర్ నరసింహారెడ్డిని కళాశాల యాజమాన్యం సత్కరించింది.



## రవీందర్‌ను పరామర్శించిన మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ఆంధ్రజ్యోతి నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్,మోకాలి చిప్ప శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి రవీందర్‌ను పరామర్శించారు.రవీందర్ ఆరోగ్య పరిస్థితి,శస్త్రచికిత్స వివరాల గురించి ఆసుపత్రి వైద్యులను సిబ్బందిని,అడిగి తెలుసుకున్నారు.నిర్మల్ జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా,టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా రవీందర్ పాత్ర,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఆయన మాట్లాడుతూ రవీందర్ త్వరగా కోలుకోవాలని,సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ప్రజాపక్షం/తానూర్ : మండలం కేంద్రంలో శనివారం మాజీ ఎమ్మెల్యే విఠ్ఠల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇటీవలే మాజీ సర్పంచ్ జాదవ్ మాధవ్‌రావ్ పటేల్,తమ్ముడి భార్య జాదవ్ కల్పన,అనారోగ్యం కారణంగా గురువారం చనిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విఠ్ఠల్ రెడ్డి వారి ఇంటి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రావు పటేల్,బైంసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫారూక్ హమ్మద్,మాజీ ఎంపీపీ రాజన్న,మాజీ జడ్పీటీసీ ఉత్తం భలేరావ్,మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి,మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఘని,శంకర్ పాటిల్,శంకర్,గంగా రెడ్డి,గైక్వాడ్ సాయినాథ్,ఉన్నారు.



# విరమణ కార్మికులకు ఘన సన్మానం

ప్రజాపక్షం / రెబ్బెన : బెల్లంపల్లి ఏరియాలోని ఖైరగూడ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో సుదీర్ఘకాలం పాటు సేవలందించి శనివారం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. సీనియర్ హెడ్ ఓవర్ మెన్ బండి రవీందర్, మైనింగ్ సర్దార్ మోడల్ సత్యనారాయణను యూనియన్ నాయకులు, అధికారుల సమక్షంలో ఖైరగూడ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడవాలని అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన కార్మికులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖైరగూడ ప్రాజెక్ట్ ఆఫీసర్ నరేందర్, గని మేనేజర్ శంకర్, రక్షణ అధికారి గౌతమ్ రాజేశ్వర్ రెడ్డి, వెల్ఫేర్ ఆఫీసర్ రజని కుమార్, గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మొగిలి, ఏఐటియుసి నాయకులు శేషసైనారావు, రాజేష్, కిరణ్ బాబు, చంద్రశేఖర్, ఓదెలు, షిఫ్ట్ ఇంచార్జిలు అంజయ్య, రాజయ్య, కాంట్రాక్ట్ కార్మిక సంఘం కార్యదర్శి అశోక్, నాయకులు రవీందర్, ఆఫ్రిది, సింహాద్రి, షకీల్, రమేష్, నరేష్, రారాజు, లక్ష్మీనారాయణ, నర్సింగం, రామ్ కిషన్, సుధీర్, నారాయణ, హర్షద్ బాబా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్



ప్రజాపక్షం/తానూర్ : నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐ మల్లేష్ పేర్కొన్నారు.నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు మండలంలోని కోలూర్,గ్రామంలో సీఐ మల్లేష్,ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6 గంటలకు తానూర్ మండల కేంద్ర ఎస్ఐ నవనీత్ రెడ్డి,ముధోల్ ఎస్.ఐ బిట్ల పెర్సిస్, బాసర,లోకేశ్వరం ఎస్సైలు,ఏఎస్ఐలు పోలీస్ సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు.సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలు55 తోపాటు 4 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ..ప్రజల రక్షణ,భద్రత,పోలీసు బాధ్యత అని,కొత్త వ్యక్తులు నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే వెంటనే పోలీసులకు సమాచారా అందించాలని,సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్స్,మెసేజ్,వాట్సాప్,కాల్స్ లకు స్పందించకూడదని,గ్రామాలలో స్వయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## కోలాగూడ సర్పంచ్ ఏకగ్రీవం..



ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ : ఖానాపూర్ మండలంలోని కోలాంగూడ గ్రామ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది.కోలాంగూడ గ్రామస్థులు పోటీలేకుండానే సర్పంచ్ ను ఎన్నుకున్నారు.గ్రామంలో సుమారు 6 వార్డులు ఉన్నాయి.అయితే అదే పంచాయతీ పరిధిలోని కుసుంపూర్‌కు చెందిన ఆత్రం అర్జున్ ను గ్రామస్థులు పార్టీలకతీతంగా సర్పంచ్ గా ఎన్నుకున్నారు.ఉప సర్పంచ్ గా సిడం సోమేరావు తోపాటు మిగతా 5 స్థానాల వార్డుల సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అయితే కోలాంగూడ పంచాయతీ నుంచి ఆత్రం అర్జున్ సర్పంచ్ అభ్యర్థిగా,6 గురు వార్డు సభ్యులు నామినేషన్ లు దాఖలు చేయగా పోటీగా ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడం,నామినేషన్ సమయం ముగియడంతో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవం అయ్యాయి.ఎన్నికల వ్యయం తగ్గి గ్రామాలు అభివృద్ధి అవుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తంచేశారు.ఎన్నికల కంటే ముఖ్యం గ్రామాల అభివృద్ధేనని కోలాంగూడ గ్రామస్థులు పేర్కొన్నారు.

# ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**ప్రజాపక్షం / నస్పూర్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య తెలిపారు. శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత విత్తన చట్టం 1966 స్థానంలో నూతన చట్టాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ ముసాయిదాను రూపొందించినట్లు పేర్కొన్నారు. దీనిపై వ్యవసాయ అధికారులు, ఆదర్శ రైతులు, విత్తన డీలర్లు, ఎఫ్‌పిఒ సభ్యులకు అవగాహన కల్పించి, వారి అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేది



స్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మహేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి 8 పాఠశాలల ఎంపిక

**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయాల రేటింగ్2025 లో భాగంగా జిల్లా నుండి 8 పాఠశాలలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్బన్ విభాగం నుండి 2, రూరల్ విభాగం నుండి 6 పాఠశాలలను ఎంపిక చేశామని పేర్కొన్నారు. అర్బన్ కేటగిరి 1లో కళ్యాణఖని సింగరేణి కాలరీస్ పబ్లిక్ స్కూల్, కేటగిరి 2లో మంచిర్యాల కేంద్రీయ విద్యాలయం ఎంపికయ్యాయని తెలిపారు. రూరల్ కేటగిరి 1లో జైపూర్ మండలం రసూల్ పల్లి ఎంపిపిఎస్, బెల్లంపల్లి మాల గురుజాల ఎంపిపిఎస్, జన్నారం స్లేట్ స్కూల్, కేటగిరి 2లో ఇందారం జెడ్‌పిహెచ్‌ఎస్, జన్నారం కిష్టాపూర్ జెడ్‌పిహెచ్‌ఎస్, వేమనపల్లి, నిల్వాయి జెడ్‌పిహెచ్‌ఎస్ ఎంపికైనట్లు వివరించారు.

## నాటి దీక్షా ఫలితం.. నేటి బంగారు తెలంగాణ

### బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

**ప్రజాపక్షం / మంచిర్యాల :** నాటి కెసిఆర్ దీక్షా ఫలితమే నేటి బంగారు తెలంగాణ నిర్మాణమని బిఆర్‌ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎంఎల్‌ఎ బల్క సుమన్ అన్నారు. శనివారం మంచిర్యాలలోని బిఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో దీక్షా దివాస్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బల్క సుమన్, మంచిర్యాల మాజీ ఎంఎల్‌ఎ నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి మాజీ ఎంఎల్‌ఎ దుర్గం చిన్నయ్య ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ చేపట్టిన దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, రాజా రమేష్, అత్తి సరోజ, నూనెటీ సత్యనారాయణ, బడికల శ్రావణ్, రెవెల్లి విజయ్ కుమార్, బత్తుల సుదర్శన్, సబ్బని అరుణ్ కుమార్, సుందర్ రావు, గోవర్ధన్, రాజం, కలిమ్, గోపి పాల్గొన్నారు.




# కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమంపై సమీక్ష

**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి ఏరియాలో సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమంపై శనివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాంట్రాక్టర్లు, అధికారులతో కలిసి ఉద్యోగుల సమస్యలు, సదుపాయాలపై చర్చించారు. ఈ సమావేశానికి మందమర్రి ఏరియా ఎస్ఓటు జిఎం జిఎల్. ప్రసాద్, బెల్లంపల్లి ఏరియా ఎస్ఓటు జిఎం కె. రాజమల్లు, ఇఎస్ఐ గోదావరిఖని బ్రాంచ్ మేనేజర్ కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇఎస్ఐ పథకంలో నమోదు చేసుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. అనారోగ్య, ప్రసూతి ప్రయోజనాలు, వైద్య సదుపాయాలు, సూపర్ స్పెషాలిటీ చికిత్స, బీమా, పెన్షన్ వంటి సేవలు ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి



బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, రామకృష్ణాపూర్ ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ, డిజిఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ పిఓలు సందీప్, శంకర్, రామ్ నరేష్, గనుల సంక్షేమ అధికారులు, ఎఐటియుసి నాయకులు సుదర్శన్, సి.వి. రమణ, ఇప్పకాయల లింగయ్య పాల్గొన్నారు.

# సీనియర్ గురుస్వామి రాజేశం పదవీ విరమణ

**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి సంస్థలో 40 ఏళ్ల పాటు సేవలందించిన టిండాల్ సూపర్‌వైజర్, సీనియర్ గురుస్వామి పారు పల్లి రాజేశం శనివారం పదవీ విరమణ చేశారు. మందమర్రిలో ఆయనను అయ్యప్ప దీక్షధారులు, భక్తులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు 37 ఏళ్లుగా అయ్యప్ప దీక్షలో కొనసాగుతూ మందమర్రి శ్రీహరిహర దేవస్థానానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. సింగరేణి ఉద్యోగిగా, అయ్యప్ప భక్తుడిగా ఆయన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైజిఎం ధూప్ సింగ్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర, వైస్ ప్రెసిడెంట్ భీమనా



థుని సుదర్శన్, పిట్ సెక్రటరీ శర్మ, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, నాయకులు పెద్దపల్లి బానయ్య, సుదర్శన్ రెడ్డి, కేదారి, కుటుంబ సభ్యులు, వర్క్‌షాప్ కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్‌పిఎం ఆధ్వర్యంలో 20 నిఘా నేత్రాల అందజేత

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ప్రజల భద్రత, నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా సిర్పూర్ పేపర్ మిల్స్ (ఎస్‌పిఎం) యాజమాన్యం పోలీసులకు 20 నిఘా కెమెరాలను విరాళంగా అందజేసింది. ఎస్‌పిఎం సంస్థలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మానవ వనరుల విభాగం ప్రధాన అధికారి ఎంఎస్. గిరి ఈ కెమెరాలను కాగజ్‌నగర్ డిఎస్‌పి వహీదుద్దీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ సమాజ సంక్షేమం, ప్రజల భద్రత పట్ల సంస్థకు ఉన్న నిబద్ధతలో భాగంగానే ఈ సహాయం అందిస్తున్నామని తెలిపారు. మెరుగైన నిఘా వ్యవస్థలు నేర నిరో



ధక చర్యలకు దోహదం చేస్తాయన్నారు. అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ కెమెరాలను పట్టణ, గ్రామీణ పరిధిలోని కీలక ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇవి ట్రాఫిక్ పర్యవేక్షణ, అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. టౌన్ సిఐ ప్రేమ్ కుమార్, రూరల్ సిఐ కుమారస్వామి, ఐటి డిజిఎం విఎన్. ఠాకూర్, సిఎస్ఆర్ అసిస్టెంట్ మేనేజర్ రేవతి, పాల్గొన్నారు.

# ఉత్పత్తిలో కార్మికుల పాత్ర కీలకం

**ప్రజాపక్షం / మందమర్రి :** సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో కార్మికుల పాత్ర అపారమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసితో 12వ స్ట్రక్చర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుంటుందని తెలిపారు. కార్మిక సంఘాల సూచనలు, సహకారంతో సంస్థ లక్ష్యాలను మరింత వేగంగా సాధించగలమని పేర్కొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై చర్చించి, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏజెంట్లు రాంబాబు, ఖాదీర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఐఇడి ఎస్ఇ కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్, ఎఐటియుసి ఉపాధ్యక్షుడు సుదర్శన్, స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు సి.వి. రమణ పాల్గొన్నారు.

## గోలేటి సర్పంచ్ అభ్యర్థిగా జగన్నాథ ఓదెలు



**ప్రజాపక్షం / రెబ్బెన :** కొమరం భీం జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జగన్నాథ ఓదెలును బిజెపి ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ కేసరి ఆంజనేయులు గౌడ్ ప్రకటించారు. గోలేటిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఓదెలును శాలువాతో సన్మానించి మాట్లాడారు. గోలేటి గ్రామపంచాయతీ ఏర్పడినప్పటి నుంచి సర్పంచులుగా కాంగ్రెస్, బిఆర్‌ఎస్, ఇతర పార్టీలకు అవకాశం ఇచ్చినా ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఆయా పార్టీల నాయకులు నిధుల దుర్వినియోగానికి, అక్రమాలకు పాల్పడి ప్రజల సొమ్మును కాజేసి గోలేటి పరువు తీశారని ఆరోపించారు. గోలేటి గ్రామ ప్రజలు ఆలోచించి విద్యావంతుడైన బిజెపి అభ్యర్థి జగన్నాథ ఓదెలుతో పాటు బిజెపి బలపరుస్తున్న వార్డు సభ్యులందరినీ గెలిపించాలని కోరారు. ఓటును వృధా కానివ్వద్దని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి, సింగరేణి నిధులతో గోలేటిని అభివృద్ధి చేసి చూపిస్తామని, ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చక్రపాణి, లక్ష్మి, నవీన్ గౌడ్, రాజేష్, శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం / రెబ్బెన :** గోలేటి స్పోర్ట్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమని ఆ క్లబ్ అధ్యక్షులు అన్నం రమేష్ అన్నారు. శనివారం రెబ్బెన బస్టాండ్ ఆవరణలో గోలేటి స్పోర్ట్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత చక్కెర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లయన్స్ క్లబ్ దేశ విదేశాల్లో విస్తరించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. రెబ్బెన మండలంలో ఇప్పటికే ఎంతోమందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. లయన్ మహేందర్ రెడ్డి, లయన్ దీకొండ సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌లో చేరిన చేడ్వాయి మాజీ సర్పంచ్

**ప్రజాపక్షం / పెంచికల్ పేట్ :** పెంచికల్ పేట్ మండలంలోని చేడ్వాయి మాజీ సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనేరు కోనప్ప నాయకత్వంలో పని చేసేందుకు చాలా మంది ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. కోనప్ప వెంటే తాము ఎల్లప్పుడూ ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని, రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పదవి వీరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సుదీర్ఘకాలం సింగరేణి సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యమై విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం శ్రీరాంపూర్ ఏరియాలోని 3, 3ఎ గని ఆవరణలో వెల్ఫేర్ ఆఫీసర్ వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గని మేనేజర్ వెంకట్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు సేఫ్టీ ఆఫీసర్ మహేందర్, అండర్ మేనేజర్లు మల్లేష్, మధుసూదన్, పూర్ణ చందర్, వంశి, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్, ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, పిట్ కార్యదర్శి మురళి చౌదరి పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల పోటాపోటీగా నామినేషన్ల దాఖలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియ తొలిదశ శనివారం విజయవంతంగా ముగిసింది. తొలి విడత ఎన్నికల కోసం నామినేషన్ల స్వీకరణ తుది గడువు శనివారం సాయంత్రం ఐదు గంటలకు పూర్తయ్యింది. ఈ గడువు ముగియడంతో భారీగా అభ్యర్థులు బారులు తీరడంతో గడువు ముగిసినా అభ్యర్థుల నుంచి వచ్చిన దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది.

### చివరి రోజు భారీగా నామినేషన్లు...

చివరి రోజు కావడంతో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ముఖ్యంగా సర్పంచ్ పదవికి అధిక మొత్తంలో నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో ఎడపల్లి మండలంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. గ్రామీణ రాజకీయాల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి అనేకమంది ఆసక్తి చూపినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో యువత పోటీలో ఉన్నారు. నామినేషన్ల స్వీకరణ గడువు ముగియడంతో ఎన్నికల ప్రక్రియ తదుపరి దశల్లోకి ప్రవేశించింది. దీని ప్రకారం అభ్యర్థులు దాఖలు చేసిన పత్రాల పరిశీలన ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. ఈ దశలో నేడు నామినేషన్ల చట్టబద్ధత, స్క్రూటినీ అధికారులు నిర్వహిస్తారు. పరిశీలన పూర్తయిన తరువాత అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి డిసెంబర్ మూడు వరకు అవకాశం కల్పించబడుతుంది. అదేరోజు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మూడు గంటల తరువాత, తుది పోటీలో నిలిచే అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత వస్తుంది. అప్పటి వరకు మండలంలోని గ్రామాల్లో ఎన్నికల సందడి కొనసాగనుంది.



**ఎడపలి:**నిజామాబాద్ జిల్లాలోని బోధన్ డివిజన్ ఎడపల్లి మండలంలోని బాపునగర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు దాదాపుగా ఏకగ్రీవం అయ్యాయి. సర్పంచ్ సహా మొత్తం 8వార్డు సభ్యుల స్థానాలకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో, పోటీ లేని కారణంగా ఎన్నికల ప్రక్రియ ఏకగ్రీవంగా ముగిసింది. సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నగునూరి అనురాధ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. అలాగే 8 వార్డు సభ్యుల స్థానాలకు సైతం పోటీకి ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో, ఆ స్థానాలు కూడా ఏకగ్రీవంగా ఖరారయ్యాయి. ఈ మేరకు త్వరలో అధికారిక ప్రకటన వెలువడనుంది. ఈ ఏకగ్రీవానికి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటి లింగం తీవ్ర కృషి చేసినట్లు తెలుస్తుంది. ఆయన చేసిన ప్రయత్నాల ఫలితంగానే భాపునగర్ పంచాయతీలో ఏకగ్రీవం సాధ్యమైందని స్థానికులు చెబుతున్నారు. నగునూరి అనురాధ సర్పంచ్‌గా ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి దిశగా గ్రామాన్ని నడిపించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నగునూరి అనురాధ మాట్లాడుతూ.. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి వార్డు సభ్యులతో కలిసి పని చేస్తానని తెలిపారు.



## నామినేషన్ పక్రియను సమీక్షించిన సబ్ కలెక్టర్



**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెంటకాలన్ గ్రామంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సమీక్షించారు. ఫారమ్ 1 నోటీసును సరిగ్గా ప్రచురించి, ప్రజలకు తెలియచేయాలని, అభ్యర్థుల కోసం తగినంత ఫారం 3 నామినేషన్ ఫారమ్‌లను సిద్ధంగా ఉంచాలని, రోజువారి నివేధికలను ఖచ్చితంగా నిర్వహించి, సమర్పించాలని, అభ్యర్థి డిక్లరేషన్‌లను క్రైమ్ రికార్డ్, ఆస్తులు, అప్పులు, విద్య, సేకరించి, ధ్రువీకరించాలని, ఖర్చు రిజిష్టర్, రసీదుల సరైన నిర్వహణను నిర్ధారించాలని, నింపిన నామినేషన్ ఫారమ్‌లను టి పోల్ పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆయన వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరైనా బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. అందరూ ఐకమత్యంగా ఉంటూ సమిష్టి నిర్ణయం ద్వారా సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అది ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. అయితే అందుకు భిన్నంగా డబ్బులు ప్రలోభాలు చూపి భయభ్రాంతులకు గురి చేసి బలవంతంగా ఏకగ్రీవాలు చేయించే ప్రయత్నాలను ఎంతమాత్రం ఉపేక్షించమని స్పష్టం చేశారు. ఇది ఎన్నికల వ్యవస్థకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టు అన్నారు. ఈ తరహా సాంప్రదాయానికి చరమగీతం పాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నిల సంఘం ఏకగ్రీవాల విషయంలో నూతన నియమ నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. జిల్లా ఎన్నికల అథారిటీ క్షుణ్ణంగా పరిశీలించి సమిష్టి నిర్ణయంతో ఏకగ్రీవమైందని నిర్ధారణ చేసుకుని నో అబ్జక్షన్ లెటర్ ఇస్తారని, ఆ తర్వాతే ఏకగ్రీవ ఎన్ని ఫలితాన్ని ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఎన్నిక ప్రతి గెలుపు ప్రజల అభిప్రాయాన్ని నిజాయితీగా ప్రతిబింభించేలా ప్రజాస్వామ్య పటిష్టతకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని హితవు పలికారు.

## సర్పంచ్ పదవికి మాజీ సర్పంచ్ నామినేషన్



**ప్రజాపక్షం/బోధన్:**గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు శనివారం చివరి రోజు కావడంతో నామినేషన్ల ప్రక్రియ జోరుగా కొనసాగింది. చివరి రోజు నామినేషన్లలో భాగంగా బోధన్ డివిజన్ సాలూర మండల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తాజా మాజీ సర్పంచ్ బుయ్యాన్ చంద్రకళ మరోమారు నామినేషన్ వేశారు. ఆమె నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు.

## హైకోర్టు జడ్జిని కలిసిన పోలీసు కమిషనర్



**ప్రజాపక్షం/నిజామాబాద్‌అర్బన్:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవి దేవిని శనివారం ఉదయం నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య మర్యాదపూర్వకంగా ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాక్టర్ సీజ్

**ప్రజాపక్షం/బాల్కొండ :**వన్నెల్(బి) గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేశామని ఇట్టి ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న శెట్‌పల్లికి చెందిన బాబ్బురి నరేష్, దానికి సహకరిస్తున్న నర్సయ్యపై ఎస్సై శైలందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పాలెంలో పౌర హక్కుల దినోత్సవం



**ప్రజాపక్షం/మోర్తాడ్:**మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మోర్తాడ్ తహసీల్దార్ రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ఉన్న హక్కుల గురించి, అలాగే చట్టాల గురించి వివరించడం జరిగిందని తెలిపారు. అందరూ సమానమేనని, ఎవరి వ్యక్తిగత హక్కులకు భంగం కల్గించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి సాయి కుమార్, మండల రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ రంజిత్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ బాలాజీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రియాజ్ ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** అక్టోబర్ మాసంలో నిజామాబాద్‌లో జరిగిన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై, ఎన్‌కౌంటర్‌లో మరణించిన రియాజ్ సంఘటనపై సిట్టింగ్ హైకోర్టు జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన రియాజ్ కుటుంబానికి సైతం ప్రభుత్వం సహాయం చేయాలి, వీరి పిల్లల, కుటుంబ సభ్యుల విద్యా, వైద్యాన్ని ప్రభుత్వం చూసుకోవాలని అన్నారు. ప్రమోద్, రియాజ్‌ల సంఘటన ముమ్మాటికి పోలీసుల నిర్లక్ష్యం, వైపల్యమే కారణమన్నారు. మీరు ఇరువురి కుటుంబాల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని పౌరహక్కుల సంఘం డిమాండ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నారాయణరావు, రాష్ట్ర నాయకులు వి. సంగం, బాలయ్య, ఆల్గోట్ రవిందర్, నిజామాబాద్ జిల్లా నాయకులు జలందర్, సీనియర్ నాయకులు, న్యాయవాదులు ఎడ్ల రాము, వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలి



**ప్రజాపక్షం/రామాయంపేట:** సర్పంచు, వార్డు సభ్యుల ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని డిఎస్‌పి నరేందర్‌గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం రామాయంపేట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వార్షిక తనిఖీలో బాగంగా రికార్డులు పరిశీలించడం జరిగిందని డిఎస్‌పి తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులను బెదిరింపులకు గురిచేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్ పరిదిలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపడుతున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని అక్కడ నిరంతరం పోలీసు గస్తీ ఉంటుందన్నారు. సిఐ వెంకటరాజాగౌడ్, ఎస్ఐ బాల్‌రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నాటి కార్యకర్తలే నేటి నాయకులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాటి కార్యకర్తలే నేటి నాయకులు అని ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి వచ్చింది బ్రేక్ మాత్రమే, ప్రజలలో కెసిఆర్‌పైన, బిఆర్ఎస్ పార్టీపైన ఆదరాభిమానాలు తరగవని నిజామాబాద్ మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. శనివారం జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసంబద్ధమైన హామీలతో ప్రజలను మోసం చేసి గెలిచిందని, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, మాజీ ఎమ్మెల్సీ వి.జి.గౌడ్, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి అయేషా షకీల్, మాజీ నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, బాజిరెడ్డి జగన్, మాజీ నుడా ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు సిర్ప రాజు, సీనియర్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, చింతా మహేశ్, మోహన్ రెడ్డి, దండు చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఉద్యమకారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ముగిసిన తొలి విడత నామినేషన్ల ఘట్టం



ప్రజాపక్షం / హాజీపూర్ : పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసింది. చివరి రోజైన శనివారం నామినేషన్ల దాఖలుకు ఆశావాహులు కేంద్రాల వద్ద భారీగా బారులు తీరారు. శుక్రవారం మంచి రోజు లేకపోవడంతో శనివారం ఒక్కసారిగా రద్దీ పెరిగింది. సమయం మించడంతో అధికారులు టోకెన్లు ఇచ్చి అభ్యర్థులను లోపలికి అనుమతించారు. మండలంలో హాజీపూర్, కర్ణమామిడి, దొనబండ, గుడ్పూర్ లలో నాలుగు క్లస్టర్లను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తమ అనుచరులతో డప్పు చప్పుళ్లతో ర్యాలీగా నామినేషన్ కేంద్రాలకు చేరుకున్నారు. మంచిర్యాల రూరల్ సిఐ ఆకుల అశోక్, ఎస్ఐ స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్రాల వద్ద 100 మీటర్ల వరకు నిషేధాజ్ఞలు విధించి అభ్యర్థులు, బలపరిచే వారిని మాత్రమే అనుమతించారు. ఈ ప్రక్రియను రాష్ట్ర పరిశీలకులు మనోహర్, వ్యయ నిర్వహణ పరిశీలకులు రాజేశ్వర్ పరిశీలించారు.

## పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని ఫోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని మహర్షి ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ కార్యకలాపాల క్యాలెండర్ ను అనుసరించి జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి, డి ఎల్ ఎస్ ఏ పి.లక్ష్మణాచారి సమన్వయంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏ అనుమానాస్పద పరిస్థితులైనా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. పిల్లలపై లైంగిక నేరాల నివారణ, పోక్సో చట్టం కింద ఉన్న కఠిన శిక్షలు, బాధిత పిల్లల హక్కులు ఫిర్యాదు బాధ్యత వంటి పిల్లలపై ఏ విధమైన వేధింపులనైనా సహించకుండా చట్టపరంగా చర్యలు తీసుకునేలా ముం దుకు రావాలని అన్నారు. బూ ర శ్వేత, లోక్ అదాలత్ సభ్యులు ఆడెపు వేణు,గుర్రం ఆంజనేయులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జ్యోతి, ప్యానెల్ అడ్వకేట్ అరుణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని సిర్పూర్ ఎంఎల్ఎ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎంఎల్ఎ నివాసంలో దహేగాం మండలం హత్తిని, మల్లన్నగూడెం, బామనగర్ గ్రామాలకు చెందిన పలువురు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంఎల్ఎ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారా శ్రీను, వనజ, సురుగు శంకర్ గౌడ్, రాజు, బండయ్య పాల్గొన్నారు.

## జాన్కంపేట్‌లో సర్పంచ్ పదవికి భారీగా నామినేషన్లు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. జనరల్ మహిళా రిజర్వేషన్ గా ఈ స్థానం ఖరారు కావడంతో సర్పంచ్ పదవిని ఆశిస్తూ అన్ని కులాల నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలోనే అత్యధిక అభ్యర్థులు నామినేషన్ వేసిన గ్రామంగా జాన్కంపేట్ నిలవడంతో ఇక్కడ బహుముఖ పోటీ నెలకొనే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్పంచ్ పదవికి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ముఖ్యంగా మిద్దె స్వరూప, ఉప్పు గంగలత, సుచన కోట అనురాధ, తిగుళ్ల అనుప, విరవత్ని శ్వేతా, కొడెల లక్ష్మి, మాదస్తూ లక్ష్మి, చేపురి సుధ, గుంజ రవళి, పుప్పాల అర్చన తదితరులు ఉన్నారు. ఈ అభ్యర్థుల్లో చాలా మంది యువకతులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన మహిళలు ఉండటం విశేషం. ఈ భారీ నామినేషన్ల దాఖలుతో గ్రామంలో ఎన్నికల సందడి పెరిగింది. అభ్యర్థులందరూ విజయంపై దీమా వ్యక్తం చేస్తుండగా, గ్రామ ప్రజలు తమకు మెరుగైన పాలన అందించగల నాయకురాలు ఎవరో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు.

# మానవసేవే మాధవ సేవ

### -నారాయణ విద్యార్థుల ఎండి హెచ్ డబ్ల్యూ ఎస్ అనాథలతో ఆప్యాయత సమ్మేళనం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణారెడ్డి, ఏజీఎం చైతన్య రావు ఆదేశాల మేరకు గోదావరిఖని మార్కండేయ కాలనీలో గల నారాయణ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఎప్పుడు ఒక ప్రత్యేకతను సంతరించుకుంటుంది శనివారం చేసిన ప్రత్యేకత మాత్రం మానవసేవే మాధవసేవ అనే ఆనాటి మేధావులు యొక్క ఆలోచన రచనకు అనుగుణంగా అనాధ ఆశ్రమ పిల్లలతో ఈ విద్యార్థులందరూ మమేకమై వాళ్లలో ఒకరిగా ఉండి వారికి తోచిన విధంగా ఆర్థిక వస్త్ర దానాలు చేసి మదర్ తెరిసా ఆశయాలను నెరవేర్చారు అనడంలో సంశయం లేదని చెప్పుకోవచ్చు. చిన్న పిల్లలు ప్రైమరీ స్కూలు విద్యార్థులు పాఠశాల యజమాన్యం ప్రిన్సిపల్ రజని ఏవో శ్రీనివాసరెడ్డి ఇన్చార్జి ప్రిన్సిపల్ లతోపాటుగా సెక్షన్ల టీచర్లు థాంక్స్ గివింగ్ డే సందర్భాన్ని పురస్కరించుకొని అనాధ పిల్లలకు మీకు తోచిన విధంగా మీ అమ్మ నాన్నతో మాట్లాడి అందుబాటులో మీకు ఏది ఉన్న తీసుకొని రావాలని వారితో కలిసి మాట్లాడాలని వారికి మీ సహకారాలు అందించాలని తెలిపిన మేరకు ఆయా విద్యార్థిని విద్యార్థులు తమ పోషకులతో మాట్లాడి ప్రేమాభిమానాలతో తోచిన విధంగా వస్తువులను దుస్తులను తీసుకొని వచ్చి ఆ పాఠశాల నిర్వాహకుల ద్వారా గాంధీ నగర్ లోని ఎం డి



హెచ్ డబ్ల్యు ఎస్ అనాధాశ్రమ యాజమాన్యం రాజయ్య తో మాట్లాడి పిల్లలతో మమేకమై వారికి ప్రేమ పూర్వక మదర్ తెరిసా ఆశయాలకు అనుగుణంగా తీసుకుపోయిన వస్తువులను ఆప్యాయతలు అందించి మానవతవాదాన్ని ముగ్ధులయ్యారు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## రెండో విడత నామినేషన్లకు ఏర్పాట్లను పూర్తి చేయండి

**ప్రజాపక్షం/హనుమకొండ:** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం నుండి మొదలవుతుందని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సంబంధిత మండలాల ఎంపీడీవోలు, అధికారులు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.

శనివారం హనుమకొండ కలెక్టరేట్ నుండి రెండో విడతలో నామినేషన్లు ఈ నెల 30 నుండి డిసెంబర్ 2 తేదీ వరకు స్వీకరించనున్న ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, పరకాల మండలాల ఎంపీడీవోలు, నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండో విడత నామినేషన్ల ప్రక్రియ నేటి (ఆదివారం) నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎంపీడీవోల వద్ద నుండి నామినేషన్ల సామగ్రిని రిటర్నింగ్ అధికారులు వెంటనే తీసుకోవాలన్నారు. నామినేషన్ల సామగ్రి ని తనిఖీ చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో విద్యుత్తు సౌకర్యం ఉండాలని, కార్యాలయంలో పరిశుభ్రత బాగుండేలా చూసుకోవాలన్నారు. హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ చేయడంలో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఎంసీసి నిబంధనలు పాటించాలని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీలు చేయాలన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** మండలంలోని టోంకిని, పారిగాం, దుబ్బగూడ గ్రామాల్లో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ రహీముద్దీన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. తూకం యంత్రాలు, గోదాములు, సంచులు, సిబ్బంది వంటి సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులకు న్యాయమైన ధరలు అందేలా ప్రత్యేక పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మహేశ్, ఎఇఒ రవి కుమార్, సిసిలు రాజు, రాజేశ్వర్, పరమేశ్వర్, గోవింద్ నాయక్, విఓఏలు పాండు, అనిల్, గ్రామ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ టౌన్ :** బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి అధికారులకు నివాస క్వార్టర్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని ఎస్ఓటు జిఎం కె. రాజమల్లు అన్నారు. శనివారం గోలేటిలోని జిఎం కార్యాలయంలో అధికారులకు నివాస క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవలే బెల్లంపల్లి ఏరియాకు బదిలీపై వచ్చిన, నూతనంగా విధుల్లో చేరిన పలువురు అధికారులకు కౌన్సెలింగ్ లో ఎంపిక చేసుకున్న నివాస క్వార్టర్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ఎం. శ్రీనివాస్, సివిల్ హెచ్ఓడి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** దీక్షా దివస్ ను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాల లో రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, బీఆర్ఎస్ నాయకులు పుప్పాల తిరుపతి, పిల్లి సత్తయ్య లు కలిసి తమ స్వంత ఖర్చులతో రోగులకు పాలు, పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,ఈ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారుపల్లిలో సివిల్ రైట్స్ డే

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో అధికారులు సమావేశం నిర్వహించారు. గ్రామంలో దళితుల పట్ల ఎవరూ వివక్ష చూపించరాదని, ఎవరైనా దళితులను చులకనగా చూస్తూ, దుర్భాషలాడిన, దాడులు చేయడం, ఆలయాల్లోకి అనుమతించకపోవడం. అంటరాని వారిగా చూడటం లాంటివి చేస్తే చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు అధికారులు, గ్రామస్తులున్నారు.

